
జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక



సంపుటి :13 సంచిక :34 బుధవారం 7-10-2026 పేజీలు:8 వెల:రు 3 https://www.epaperjournalistdiary.com/



భారత్ సూపర్ బోణి

- తొలి టీ20లో వెస్టిండీస్‌పై 8 వికెట్ల తేడాతో గెలుపు
- ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో టీమిండియా
- భారత స్పిన్నర్ల ధాటికి 171 పరుగులకే విండీస్ ఆలౌట్
- అరంగేట్ర బౌలర్ నమన్ ధీర్‌కు మూడు వికెట్లు
- అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లకు చెరో రెండు వికెట్లు
- షాయ్ హోప్, రూథర్‌ఫోర్డ్ హాఫ్ సెంచరీలతో రాణింపు
- శ్రేయస్ అయ్యర్ ధాటైన బ్యాటింగ్‌తో కెప్టెన్ ఇన్నింగ్స్
- ఇషాన్ కిషన్ సహకారంతో సునాయాసంగా లక్ష్య ఛేదన

02 విండీస్‌పై ఘన విజయం

వెస్టిండీస్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను టీమిండియా ఘన విజయంతో ప్రారంభించింది. తొలి టీ20లో భారత్ 8 వికెట్ల తేడాతో విండీస్‌ను ఓడించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత స్పిన్నర్ల ధాటికి వెస్టిండీస్ 19.1 ఓవర్లలో 171 పరుగులకే ఆలౌటైంది. అరంగేట్ర బౌలర్ నమన్ ధీర్ మూడు వికెట్లతో సత్తా చాటగా.. అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం శ్రేయస్ అయ్యర్ ధాటైన కెప్టెన్ ఇన్నింగ్స్, ఇషాన్ కిషన్ సహకారంతో భారత్ 14.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.



2

ఈవీఎంలు తెచ్చిందే రాజీవ్‌గాంధీ..

ఓటర్ల జాబితా ప్రక్షాళనపై కాంగ్రెస్‌కు భయమెందుకు?

- ఈవీఎంలను ప్రవేశపెట్టింది రాజీవ్‌గాంధీ అని రాంచందర్‌రావు వ్యాఖ్య
- బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై విమర్శ
- ఓటర్ల జాబితా ప్రక్షాళనపై కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
- ఫారం-6, ఫారం-7 సమర్పించినంత మాత్రాన ఓట్లు రద్దు కావని వెల్లడి
- సమగ్ర విచారణ అనంతరమే ఓటుపై నిర్ణయం ఉంటుందని స్పష్టీకరణ
- గతంలో బోగస్ ఓట్లపై రాహుల్‌గాంధీ ఆరోపణలు చేశారని గుర్తుచేసిన రాంచందర్‌రావు
- నకిలీ ఓట్లతో రాజకీయ లబ్ధి పొందారని కాంగ్రెస్‌పై విమర్శలు
- అక్రమ ఓట్లను ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం

హైదరాబాద్,

దేశంలో ఈవీఎంలను ప్రవేశపెట్టిందే మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని, ఇప్పుడు కాంగ్రెస్ తన సొంత నాయకుడి నిర్ణయాన్నే అవమానిస్తున్నదా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రశ్నించారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈవీఎంలను నిషేధించి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై విమర్శలు చేశారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను రాంచందర్‌రావు తప్పుబట్టారు. ఫారం-6, ఫారం-7 సమర్పించినంత

-మిగతా 2 లో

దద్దరిల్లిన దేశ రాజధాని

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని విపక్షాల డిమాండ్
- పార్లమెంట్ భవనం నుంచి ఈసీ కార్యాలయం వరకు పాదయాత్ర
- ఆకాశవాణి భవన్ వద్ద బారికేడ్లతో ఎంపీలను అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్లు ఎక్కి జాతీయ జెండాతో నిరసన తెలిపిన రాహుల్ గాంధీ
- ఆకాశవాణి భవన్‌లో బైఠాయించిన రాహుల్, ప్రియాంక తదితరులు
- రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కార్యకర్తల ప్రతిఘటనతో కొద్దిసేపటికే వారిని విడుదల చేసిన పోలీసులు
- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో భారీ ర్యాలీకి ఇండియా కూటమి పిలుపు

ఈసీ కార్యాలయ ముట్టడికి ఇండియా కూటమి యత్నం

న్యూఢిల్లీ

ఓటర్ల సమగ్ర సవరణ(సర్)లో అవకతవకల బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి మంగళవారం చేపట్టిన మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం 'నిర్వాచన్ సదన్' వరకు చేపట్టిన ఈ మార్చ్‌ను పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి వెళ్లి నిరసన కొనసాగించారు. రాత్రి 9 గంటలైనా నిరసన కొనసాగిస్తున్న రాహుల్, ప్రియాంక తదితర కాంగ్రెస్ సహా వివిధ పార్టీల నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని బస్సులో తరలించారు. బస్సులో ఎక్కించినప్పటికీ పోలీసులతో వారు కొంతసేపు ప్రతిఘటించారు.

-మిగతా 2 లో





02 రష్యాపై 900 డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి

- భారీ డ్రోన్ దాడి చేసినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడి
- అన్ని డ్రోన్లను అడ్డుకున్నామని రష్యా ప్రకటన
- రష్యాలోని పలు ప్రాంతాల్లో వైమానిక రక్షణ వ్యవస్థల అప్రమత్తత
- క్రిమియా, అజోవ్ సముద్ర ప్రాంతాల్లోనూ డ్రోన్లను అడ్డుకున్నట్లు వెల్లడి
- మాస్కోప్రాంతంలోని ఇంధన నిల్వ కేంద్రంలో అగ్నిప్రమాదం
- ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు ధ్రువీకరించని నివేదికలు
- మాస్కోవైపు 700కుపైగా డ్రోన్లు వచ్చినట్లు వార్తలు
- భారీ డ్రోన్, క్షిపణి దాడికి సిద్ధమవుతున్నట్లు జెలెన్‌స్కీ హెచ్చరిక

రాహుల్‌పై డీఎంకే ఫైర్

- సీఎం విజయ్‌ను చూసి భయపడుతున్నారా?..



జగన్ ను విమర్శించడానికే సభ పెట్టారు.

- వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి
- ప్రొద్దుటూరు జల్ జీవన్ మిషన్ సభపై రవీంద్రనాథ్ రెడ్డి విమర్శలు
- గత ప్రభుత్వ పనులకు కూటమి సర్కార్ క్రెడిట్ కొట్టేస్తోందని ఆరోపణ
- ఉచిత ఇసుక పేరుతో కృష్ణా నదిని దోచుకుంటున్నారని ఫైర్





ఏడాదిలోనే లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

- ఇందిరమ్మ టవర్స్ వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కుత్బుల్లాపూర్,

రాష్ట్రంలో ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తిచేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

-మిగతా 2 లో



జమిలి ఎన్నికలు కుట్ర

- 'వన్ నేషన్--వన్ ఎలక్షన్' వెనుక రాజకీయ కుట్ర
- దేశంలో తమ పార్టీనే ఉండాలన్నదే బీజేపీ లక్ష్యం
- ప్రాంతీయ పార్టీల మనుగడ దెబ్బతీసే ప్రయత్నం
- బీజేపీ ఏకఛత్రాధిపత్యం కోసం చూస్తోందని టీపీ ఆరోపణ
- పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని విమర్శ
- ఢిల్లీ నిరసనకు రావద్దంటూ కార్యకర్తలకు నోటీసులు
- గాంధీ, అంబేడ్కర్ సిద్ధాంతాలు హింసాత్మకమా? అని ప్రశ్న
- ధైర్యముంటే తనపై కేసులు పెట్టాలని టీపీ సవాల్

నేషనల్ బ్యూరో:

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' ఓ రాజకీయ కుట్ర అని సీపీఐ చీఫ్ అభిజీత్ టీపీ ఆరోపించారు. ఈ విధానం వెనుక ఉన్న అసలు ఉద్దేశం 'ఒకే దేశం, ఒకే రాజకీయ పార్టీ'ని తీసుకురావడమేనని విమర్శించారు.

-మిగతా 2 లో

ఆ 45 ఎకరాల గుర్తింపునకు సర్వే చేయండి

ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో 388 ఎకరాలకుగాను తేలింది 343 ఎకరాలే

- మిగిలిన 45 ఎకరాలపై పూర్తి వివరాలు తేల్చాలని సీఎం ఆదేశం
- భూముల గుర్తింపునకు సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని సూచన
- అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ఆదేశం
- జూన్ 2లోగా కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టీకరణ
- గుర్తించిన భూమిని స్థానిక అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని ఆదేశం
- మల్లన్న సాగర్ నీటిని అనధికారికంగా వినియోగించే వారిపై చర్యలు
- వెలికట్టలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు సీఎం సూచన

హైదరాబాద్,

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ గ్రామాల పరిధిలో 45 ఎకరాల భూముల ఆచూకీ లభ్యం కానందున వాటిని గుర్తించేందుకు వెంటనే సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత నెల 16న శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ఈ భూములపై విచారణకు సీఎం ఆదేశించిన విషయం తెలిసిందే. విచారణ పురోగతిపై ఎంటీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ ఆక్రమణలపై విచారణకు ఏర్పాటు చేసిన కమిటీ, ధరణి ఆక్రమణలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. విచారణ పురోగతిపై సీఎం రేవంత్ రెడ్డి కమిటీ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదైందని అధికారులు తెలిపారు.

-మిగతా 2 లో

అమెరికాలో విజృంభిస్తున్న మీజిల్స్..



- అమెరికాలో ఈ ఏడాది 3,869 మీజిల్స్ కేసులు
- పెన్సిల్వేనియాలోనే 1,000కుపైగా కేసులు నమోదు
- 1990-91 తర్వాత ఇదే స్థాయిలో వ్యాధి వ్యాప్తి
- ఫిలడెల్ఫియాలో 200కుపైగా కేసులు నమోదు
- వ్యాక్సిన్ తీసుకోని వారిలోనే అధికంగా కేసులు
- న్యూయార్క్‌లో డిజాస్టర్ ఎమర్జెన్సీ ప్రకటన
- పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న మీజిల్స్ వ్యాప్తి
- వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్‌పై దృష్టి

02

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక


భారత్ సూపర్ బోణి..



లక్నో
వెస్టిండీస్‌తో ప్రారంభమైన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. మంగళవారం లక్నో వేదికగా జరిగిన తొలి టీ20లో భారత్ 8 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించింది. దీంతో సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ భారత స్పిన్నర్ల ధాటికి 19.1 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 52 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. షెర్ఫానే రూథర్‌ఫోర్డ్ కూడా ధాటిగా ఆడి 34 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. వీరిద్దరి హాఫ్ సెంచరీలతో వెస్టిండీస్ 170 పరుగుల మార్కును దాటింది. అయితే మిగతా బ్యాటర్లను భారత బౌలర్లు కట్టడి చేయడంతో విండీస్ భారీ స్కోరు సాధించలేకపోయింది. భారత బౌలర్లలో అరంగేట్ర బౌలర్ నమన్ ధీర్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. మూడు వికెట్లు తీసి విండీస్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశాడు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచారు. దీంతో విండీస్ 19.1 ఓవర్లకే ఆలౌటైంది. 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లలో ఒకరు త్వరగా వెనుదిరగగా, కొద్దిసేపటికే మరో ఓపెనర్ సంజూ శాంసన్ కూడా 11 పరుగులకే ఔటయ్యాడు. దీంతో భారత్ 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కాస్త ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ఆది నుంచే ధాటిగా ఆడుతూ వెస్టిండీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మరోవైపు ఇషాన్ కిషన్ అతడికి చక్కటి సహకారం అందించడంతో భారత్ లక్ష్యం దిశగా వేగంగా సాగింది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో టీమిండియా మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం సాధించింది. ఇషాన్ కిషన్ సహకారంతో భారత్ కేవలం 14.4 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. తొలి మ్యాచ్‌లోనే సమష్టిగా రాణించిన భారత బ్యాటర్లు, బౌలర్ల సిరీస్‌లో జట్టుకు శుభారంభాన్ని అందించారు.

రష్యాపై 900 డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి

భారీ డ్రోన్ దాడి చేసినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడి
అన్ని డ్రోన్లను అడ్డుకున్నామని రష్యా ప్రకటన
రష్యాలోని పలు ప్రాంతాల్లో వైమానిక రక్షణ వ్యవస్థల అప్రమత్తత
క్రిమియా, అజోవ్ సముద్ర ప్రాంతాల్లోనూ డ్రోన్లను అడ్డుకున్నట్లు వెల్లడి
మాస్కో ప్రాంతంలోని ఇంధన నిల్వ కేంద్రంలో అగ్నిప్రమాదం
ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు ధ్రువీకరించని నివేదికలు
మాస్కో వైపు 700కుపైగా డ్రోన్లు వచ్చినట్లు వార్తలు
భారీ డ్రోన్, క్షిపణి దాడికి సిద్ధమవుతున్నట్లు జెలెన్‌స్కీ హెచ్చరిక



కీవ్:
రష్యాపై ఉక్రెయిన్ భారీ స్థాయిలో డ్రోన్ దాడికి పాల్పడిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. ఉక్రెయిన్ దాదాపు 900 డ్రోన్లను ప్రయోగించిందని, రష్యాలోని పలు ప్రాంతాలతోపాటు రష్యా ఆక్రమణలో ఉన్న క్రిమియా, అజోవ్ సముద్ర ప్రాంతాల్లోనూ తమ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకున్నాయని ప్రకటించింది. ధ్రువీకరించబడని మీడియా నివేదికల ప్రకారం ఈ దాడి అనంతరం మాస్కో ప్రాంతంలోని ఓ భారీ ఇంధన నిల్వ కేంద్రంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు ఆ నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఈ వివరాలకు సంబంధించి స్వతంత్రంగా ధ్రువీకరణ జరగాల్సి ఉంది. రష్యా--ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ రష్యా భూభాగంలోని లక్ష్యాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తోంది. ఉక్రెయిన్ స్వయంగా అభివృద్ధి చేసిన దీర్ఘదూర డ్రోన్లను కూడా ఈ దాడుల్లో వినియోగిస్తున్నట్లు సమాచారం. రష్యాలోని యూరల్స్, సైబీరియా వరకు తూర్పు ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ దాడులు జరిగిన సందర్భాలు ఉన్నాయి. మరోవైపు రష్యా నుంచి మరో భారీ వైమానిక దాడి జరిగే అవకాశం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ మంగళవారం హెచ్చరించారు. దీంతో రష్యా నుంచి రాబోయే భారీ డ్రోన్, క్షిపణి దాడిని ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇదిలా ఉండగా మాస్కో ప్రాంతం వైపు ఉక్రెయిన్ 700కు పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు వార్తలు వచ్చాయి. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం వరకు సుమారు 650 డ్రోన్లు మాస్కో వైపు వచ్చినట్లు మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. వాటిలో చాలా డ్రోన్లను నగరానికి దూరంగానే రష్యా వైమానిక రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని చెప్పారు. నగరానికి చేరువగా వచ్చిన మరో 105 డ్రోన్లను కూడా అడ్డుకున్నట్లు వెల్లడించారు.

ఈవీఎంలు తెచ్చిందే రాజీవ్‌గాంధీ..

మొదటి తరువాయి

మాత్రాన ఎవరి ఓట్లూ రద్దు కావని, వాటిపై సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరమే తుది నిర్ణయం ఉంటుందని చెప్పారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా తప్పుగా ప్రచారం చేయవద్దని ఆయన అన్నారు. గతంలో తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో లక్షలాది బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు ఆ పార్టీ నేతలే ఆరోపించారని రాంచందర్‌రావు గుర్తుచేశారు. ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేస్తుంటే కాంగ్రెస్‌కు ఎందుకు భయమని ఆయన ప్రశ్నించారు. ఏళ్ల తరబడి నకిలీ, బోగస్ ఓట్లతో కొందరు రాజకీయ లబ్ధి పొందారని ఆరోపించారు. దేశ పౌరుల ఓటు హక్కును ఎవరూ తొలగించలేరని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. అదే సమయంలో రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల అక్రమ ఓట్లను ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితాలో వాస్తవ ఓటర్ల హక్కులను కాపాడుతూనే అక్రమంగా నమోదైన ఓట్లను గుర్తించి తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఏడాదిలోనే లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

మొదటి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యూఆర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తిచేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్దేశించామని, ఒక నెల ముందుగా పూర్తిచేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ టవర్స్‌ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అందులో లక్కీ డిప్ ద్వారా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రటరీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

దద్దరిల్లిన దేశ రాజధాని

మొదటి తరువాయి

బలవంతంగా పోలీసులు వారిని తరలించడంతో ఉద్రిక్తత తలెత్తింది. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్ సహా పలువురు విపక్ష నేతలను కూడా అంతకుముందు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరసనకారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.
అడ్డుకోవడంతో ఆకాశవాణి భవన్‌లోకి...
ఉదయం తొలుత మార్చ్ సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలు ఆకాశవాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల మధ్య పార్లమెంట్ స్ట్రీట్‌పై భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపైనే కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం రాహుల్ గాంధీ, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ పోలీసుల బారికేడ్లపైకి ఎక్కారు. ప్రియాంక గాంధీని అదుపులోకి తీసుకునేందుకు ఓ బస్సులోకి ఎక్కించగా.. కొద్దిసేపటికే ఆమె కిందికి దిగి ఆకాశవాణి భవన్ గేటు వద్ద ఉన్న తన సోదరుడితో కలిశారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దీపేందర్ హుడా రిసెప్షన్ గేటు నుంచి ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి ప్రవేశించారు. అక్కడ ఓ చెట్టు కింద కూర్చున్నారు. ప్రాంగణం ఖాళీ చేయాలని పోలీసులు కోరినప్పటికీ.. తాము ఎన్నికల సంఘం కార్యాలయానికి వెళ్లాల్సిందేనని వారు పట్టుబట్టారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రాంత డిసిపి సచిన్ శర్మ భారీగా పోలీసు బలగాలతో అక్కడికి చేరుకున్నారు.
మార్చ్‌లో విపక్ష ఎంపీలు జ్ఞానేశ్ కుమార్‌ను ఆర్ఎస్ఎస్ దుస్తుల్లో చూపిస్తూ కటౌట్లను ప్రదర్శించారు. బీజేపీ హీ సీఈసీ హై, 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్', 'డెమోక్రసీ నాట్ ఫర్ సేల్' అంటూ నినాదాలు చేశారు. "జ్ఞానేశ్.. నీ పని అయిపోయింది బ్రో.. రాజీనామా చేయాల్సిన సమయం వచ్చింది" అని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. మార్చ్‌కు ముందే పార్లమెంట్, కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం పరిసరాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించింది, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎంపీలు ముందుగా పార్లమెంట్లోని మకర్ ద్వార్ వద్దకు చేరుకుని అక్కడి నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నిర్వాచన్ సదన్ వైపు వెళ్లారు.
'ఇండియా' కూటమికి బీజేడీ మద్దతు
'ఇండియా' కూటమి ఎంపీల నిరసన మార్చ్‌లో బీజేడీ ఎంపీలు కూడా పాల్గొన్నారు. 'ఓటు చోరీ', నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల్లో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలోని ప్రభుత్వ చర్యలను ఎదుర్కొనేందుకు విపక్షాల ఐక్యత కొనసాగుతుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. "మేము ఈ ఉదయం శాంతియుత నిరసన మార్చ్ నిర్వహించాం. దీనికి అన్ని విపక్ష పార్టీలను ఆహ్వానించాం. బీజేడీ ఎంపీలు ప్రత్యక్షంగా పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇక్కడ ప్రత్యక్షంగా లేని విపక్ష పార్టీలు కూడా తమ మద్దతును తెలియజేస్తున్నాయి" అని రమేష్ అన్నారు. ఎన్నికల సంఘం కార్యాలయం వరకు మార్చ్ నిర్వహించాలనుకున్నప్పటికీ.. ఆకాశవాణి భవన్, పాత ప్రణాళికా సంఘం కార్యాలయం మధ్య పోలీసులు తమను అడ్డుకున్నారని జైరాం రమేష్ తెలిపారు. ఈ ఆందోళనకు ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'ఓట్ బచావో, దేశ్ బచావో' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. తొలి దశలో ప్రతి బ్లాక్‌లో పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాలు చేపడతామని, అక్టోబర్ 25 నుంచి నవంబర్ 25 వరకు చోపాల్స్ సహా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

రాహుల్‌పై డీఎంకే ఫైర్



న్యూఢిల్లీ
సీఎం జోసెఫ్ విజయ్‌ను చూసి భయపడుతున్నారా? అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని డీఎంకే ప్రశ్నించింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా విపక్షాలు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలకు రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్న నేపథ్యంలో ఈ విమర్శలు వచ్చాయి. తమిళనాడులో ఒకప్పటి మిత్రపక్షమైన డీఎంకే.. రాహుల్ గాంధీపై ఘాటు వ్యాఖ్యలు చేసింది. డీఎంకే నేత శరవణన్ అన్నాదురై 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీని సూటిగా ప్రశ్నించారు. తమిళనాడులో ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల తొలగింపుపై రాహుల్ గాంధీ వైఖరి ఏమిటని ప్రశ్నించారు. తమిళనాడులో ఓటర్ల జాబితా సవరణపై రాహుల్ తన అభిప్రాయాన్ని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. 'సర్' ప్రక్రియ అనంతరం ఎన్నికైన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయాలన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలను రాహుల్ గాంధీ ఎందుకు సమర్థించడం లేదని శరవణన్ అన్నాదురై నిలదీశారు. ఒకవైపు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రాహుల్.. మరోవైపు ఖర్గే వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ వైఖరిలో ఇది ఎంతటి ద్వంద్వ నీతి అంటూ శరవణన్ అన్నాదురై తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. తమిళనాడు రాజకీయాల్లో కొత్తగా ఏర్పడుతున్న సమీకరణాల నేపథ్యంలో డీఎంకే నేత చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కొత్త చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్



న్యూఢిల్లీ:
ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్‌ను భారత వాయుసేన 29వ చీఫ్‌గా నియమించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం ప్రకటించింది. ప్రస్తుతం చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా కొనసాగుతున్న ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్థానంలో అశుతోష్ దీక్షిత్ అక్టోబర్ 31న బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం వాయుసేన వైస్ చీఫ్‌గా పనిచేస్తున్న అశుతోష్ దీక్షిత్‌కు వ్యూహాత్మక ప్రణాళికలో విస్తృత అనుభవం ఉంది. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సేవా కాలంలో కమాండ్, స్టాఫ్, శిక్షణ విభాగాల్లో ఆయన పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1966 డిసెంబర్ 9న జన్మించిన అశుతోష్ దీక్షిత్ 1986 డిసెంబర్ 6న భారత వాయుసేన ఫైటర్ విభాగంలో చేరారు. వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టకముందు హెడ్‌క్వార్టర్స్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌లో చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్మన్‌కు చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా సేవలందించారు. అంతకుముందు సెంట్రల్ ఎయిర్ కమాండ్ ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్‌గా కూడా అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు నిర్వహించారు. వివిధ కమాండ్, స్టాఫ్, శిక్షణ బాధ్యతల్లో పనిచేసిన అనుభవంతో అక్టోబర్ 31న వాయుసేన చీఫ్‌గా ఆయన కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు.

ఆ 45 ఎకరాల గుర్తింపునకు సర్వే చేయండి

మొదటి తరువాయి

అయితే తాజాగా నిర్వహించిన సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించామని వివరించారు. రికార్డుల్లో ఉన్న భూమికి, క్షేత్రస్థాయిలో గుర్తించిన భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉన్నట్లు సీఎంకు నివేదించారు. దీంతో ఆ 45 ఎకరాల భూమి ఎక్కడుందో తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ గ్రామాల్లో సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సర్వే నంబర్ 325 సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూములకు సంబంధించిన రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఆయా రికార్డులను పరిశీలించి భూముల వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని సీఎం సూచించారు. సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం ఇదే ప్రాంతంలో 'తెలంగాణ అమరవీరుల కాలనీ' నిర్మించాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించి, వచ్చే జూన్ 2లోగా నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటిని జాగ్రత్తగా వినియోగించాలని అధికారులకు సూచించారు. మల్లన్న సాగర్ నీటిని అనధికారికంగా వినియోగించే వారిని గుర్తించి, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు

జమిలి ఎన్నికలు కుట్రే

మొదటి తరువాయి



అక్టోబర్ 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన నేపథ్యంలో ఛత్రపతి శంభాజీనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ప్రాంతీయ పార్టీల మనుగడను దెబ్బతీసి, దేశంలో ఏకఛత్రాధిపత్యం సాధించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ 'యోగి ఆదిత్యనాథ్ 2.0'లా మారడానికి ప్రయత్నిస్తున్నారని, పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. ఢిల్లీలో జరగబోయే ఆందోళనలో పాల్గొనవద్దని మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా పోలీసులు, రాజస్థాన్‌లోని సీఐడీ అధికారులు తమ పార్టీ కార్యకర్తలకు ముందస్తు నోటీసులు జారీ చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనకు అయ్యే ఖర్చులకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పాలని, ఈ ఆందోళన హింసాత్మకంగా మారే అవకాశం ఉందంటూ నోటీసుల్లో పేర్కొనడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.
గాంధీ అంబేద్కర్ సిద్ధాంతాలు హింసాత్మకమా?
గాంధీజీ, అంబేద్కర్ సిద్ధాంతాలను మాట్లాడటం హింసాత్మకం ఎలా అవుతుందని దీపే ప్రశ్నించారు. తమ పార్టీ కార్యకర్తలను వేధించే బదులు ధైర్యముంటే తనను నిర్బంధించి ఉపా లేదా ఎన్ఎస్ఏ చట్టాల కింద కేసు నమోదు చేయాలని సవాల్ విసిరారు. గిరిజన విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న రాహుల్ పవారా నేతృత్వంలోని విద్యార్థులపై ముంబై పోలీసుల అణచివేత చర్యలను ఆయన ఖండించారు. అలాగే మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న లీకేజీలు, అక్రమాలపై అభ్యర్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటించారు.

అమెరికాలో విజృంభిస్తున్న మీజిల్స్..



న్యూఢిల్లీ:
అమెరికాలో మీజిల్స్ వ్యాధి విజృంభిస్తోంది. ఇటీవలి కాలంలో పెన్సిల్వేనియా రాష్ట్రంలో 1,000కుపైగా మీజిల్స్ కేసులు నమోదయ్యాయి. ఇతర రాష్ట్రాల్లోనూ భారీగా కేసులు వెలుగుచూస్తుండటంతో అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది.
పెన్సిల్వేనియాకు పొరుగునే ఉన్న న్యూయార్క్ రాష్ట్రం ఈ నెల మొత్తం డిజాస్టర్ ఎమర్జెన్సీ ప్రకటించి, వ్యాధి నివారణ, గుర్తింపు, అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేసింది. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు అమెరికాలో 3,869 మీజిల్స్ కేసులు నమోదయ్యాయి. 1990-91 తర్వాత ఈ స్థాయిలో మీజిల్స్ వ్యాప్తి చోటుచేసుకోవడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఫిలడెల్ఫియాలో తొలిసారిగా మీజిల్స్ కేసులు వెలుగులోకి వచ్చాయి. అక్కడ ఇప్పటివరకు 200 మందికిపైగా ఈ వ్యాధి బారినపడ్డారు. వీరిలో ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోని వారేనని అధికారులు గుర్తించారు. పెన్సిల్వేనియాలో కూడా కేసుల సంఖ్య వేగంగా పెరిగింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,000 మందికిపైగా మీజిల్స్ బారినపడ్డారు. దీంతో పొరుగున ఉన్న న్యూయార్క్ ప్రభుత్వం అప్రమత్తమైంది. న్యూయార్క్ నగరానికి మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా 100కుపైగా కేసులు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. దీంతో పెద్ద ఎత్తున వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మీజిల్స్ వ్యాప్తిని అడ్డుకోవడంతోపాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. టెక్సాస్, సౌత్ కరోలినా, ఉతా తదితర రాష్ట్రాల్లోనూ మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల ఆరోగ్య విభాగాలు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు వ్యాక్సినేషన్‌పై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాయి. మీజిల్స్ సోకినవారిలో సాధారణంగా జ్వరం, దగ్గు, దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా చిన్నారులు ఈ వ్యాధి బారినపడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు, వ్యాప్తిని నివారించేందుకు వ్యాక్సినేషన్ కీలకమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మీజిల్స్ వ్యాక్సిన్ అందించడం ద్వారా వ్యాధి నుంచి రక్షణ పొందవచ్చని చెబుతున్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్
రాజీనామా చేయాలి.. సర్ ప్రక్రియ వెంటనే ఆపాలి

-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ ఆందోళన

-అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయికి వినతిపత్రం సమర్పణ



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 06 (జర్నలిస్ట్ డైరీ) :

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు పారిజాత ఆధ్వర్యంలో జరిగిన భారీ ఆందోళన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సర్ ప్రక్రియ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల కోట్లు గల్లంతయాయని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పారిజాత, మాజీ కార్పొరేషన్ చైర్మన్, సిపిఐ సిపిఎం నాయకులు పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ.. ఎస్ఐఆర్ పేరుతో అనేక రాష్ట్రాలలో లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి మంత్రి అమిత్ షా తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామాన్ని ఇద్దరూ కూడా ఖూనీ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. దేశంలో సర్ పై జరుగుతున్న రాద్ధాంతాలను ఆందోళనల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.

కాగా.. త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఎంపీలంతా ఆందోళన చేయనున్నారనీ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అనేక నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి లయన్స్ క్లబ్‌ల మార్చురీ ఫ్రీజర్ విరాళం

- పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరం - ప్రజాప్రతినిధులు, అధికారులు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 06 (జర్నలిస్ట్ డైరీ) :

షాద్‌నగర్: ప్రభుత్వ ఆసుపత్రికి లయన్స్ క్లబ్ షాద్‌నగర్, లయన్స్ క్లబ్ బేర సంయుక్త ఆధ్వర్యంలో మార్చురీ ఫ్రీజర్‌ను విరాళంగా అందజేశారు. మృతదేహాలను కొంతకాలం సురక్షితంగా భద్రపరచేందుకు ఉపయోగపడే ఈ ఫ్రీజర్‌ను మంగళవారం ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డా. కొప్పిశెట్టి కిరణ్మయి చేతుల మీదుగా ఆసుపత్రి అధికారులకు అందజేశారు. కుటుంబ సభ్యులు దూర ప్రాంతాల్లో ఉండటం, అంత్యక్రియలకు కొంత సమయం పట్టడం వంటి సందర్భాల్లో మృతదేహాలను తాత్కాలికంగా భద్రపరచేందుకు ఈ ఫ్రీజర్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా పేద, నిరుపేద కుటుంబాలకు ఇది ఆర్థికంగా, సామాజికంగా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన పరికరాన్ని సమకూర్చడం ద్వారా లయన్స్ క్లబ్‌లు అందించిన సేవా సహకారాన్ని పలువురు అభినందించారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కమ్మదనం సుధాకర్, రెడ్యా నాయక్, శరత్ చంద్రబాబు, శాంతిలాల్ పటేల్, కమ్మదనం సందీప్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విష్ణువర్ధన్, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో
అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనిఖీ

-వైద్యుల హాజరు నుంచి ఓపీ, ఇన్‌పేషెంట్ వార్డుల వరకు క్షుణ్ణంగా పరిశీలన

-ఆర్ఎంపీలు పరిధి దాటితే చర్యలు తప్పవు

-రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి హెచ్చరిక

-జీవన్‌ధార జనరిక్ ఔషధ కేంద్రం పరిశీలన



రంగారెడ్డి జిల్లా బ్యూరో,అక్టోబర్ 06 (జర్నలిస్ట్ డైరీ) :

ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య సేవల తీరును స్వయంగా పరిశీలిస్తూ, సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి షాద్‌నగర్‌లో పర్యటించారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆమె తనిఖీ చేసి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.ఆసుపత్రికి చేరుకున్న అదనపు కలెక్టర్ వైద్యుల హాజరు రిజిస్టర్లతో పాటు ఓపీ రిజిస్టర్, ఇన్‌పేషెంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను స్వయంగా పరిశీలించారు. వైద్యుల హాజరుపై ఆరా తీయగా, ఎక్కువ మంది విధులకు హాజరై ఉన్నారని, ఇద్దరు వైద్యులు సెలవులో ఉన్నట్లు అధికారులు వివరించారు.ఆసుపత్రి కోసం నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ పనులను కూడా అదనపు కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత నిర్మాణ సంస్థ అధికారులు, పీజీఎంఎస్ఐడీసీ ఇంజనీర్‌తో భవన నిర్మాణ పురోగతిపై మాట్లాడారు. మరో ఒకటిన్నర నుంచి రెండు నెలల్లో నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నూతన భవనం అందుబాటులోకి వచ్చిన అనంతరం మెజారిటీ వైద్య సేవలను అక్కడికి తరలించడం ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని డాక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు.

పరిధి దాటితే చర్యలు తప్పవు

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ వైద్య సిబ్బంది తమ పరిధిలోనే సేవలు అందించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి సూచించారు. ప్రాథమిక చికిత్స, ప్రథమ చికిత్స అందించడం వరకు మాత్రమే వారి సేవలు పరిమితం కావాలని, తుది వైద్యం అర్హత కలిగిన వైద్యులు మాత్రమే అందించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ పరిధిని దాటి తుది వైద్యం అందించడం, శస్త్రచికిత్సలు లేదా చిన్నచిన్న ఆపరేషన్లు నిర్వహించడం వంటి ఘటనలు తమ దృష్టికి వస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.

విద్యార్థులతో మమేకమైన అదనపు కలెక్టర్

అనంతరం బాలికల పాఠశాలను సందర్శించిన డాక్టర్ కిరణ్మయి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఆమె విద్యార్థుల ప్రతిభ, చదువు తదితర అంశాలపై వారితో మాట్లాడారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించాలని సూచిస్తూ, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల చదువు, భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యలో వారిని ప్రోత్సహించాలని తెలిపారు.

జీవన్‌ధార జనరిక్ ఔషధ కేంద్రం పరిశీలన

కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలోని జీవన్‌ధార జనరిక్ ఔషధాల దుకాణాన్ని కూడా అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఔషధాల విక్రయాలు, అందుబాటులో ఉన్న మందులు, నిర్వహణ తదితర అంశాలపై మెప్మాకు చెందిన జ్ఞాన ప్రసూన, శైలజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జనరిక్ ఔషధాల కేంద్రం నిర్వహణ తీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి కార్యనిర్వహణాధికారి డా. విష్ణువర్ధన్, ఫరూఖ్‌నగర్ మండల తహసీల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా
మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

- 'జీవో 641' రద్దు చేసేవరకు పోరాటం ఆగదు: జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 06 (జర్నలిస్ట్ డైరీ)

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం, కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (SDVP JAC) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం మంగళవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆందోళనకారులు "డంపింగ్ యార్డు హటావో -- సిద్ధాపూర్ బచావో" అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్ మాట్లాడుతూ.. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డంపింగ్ యార్డును ఏర్పాటు చేయనివ్వబోమని స్పష్టం చేశారు. సారవంతమైన వ్యవసాయ భూములు, పంటలు కలుషితమై రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి తీసుకొచ్చిన ఈ ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డు ప్రతిపాదనను, సంబంధిత జీవో 641ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని జేఏసీ నేతలు ముక్తకంఠంతో హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ బిచ్యా నాయక్, జేఏసీ కో చైర్మన్ రజిత నాయక్, మురళి, రమేష్, చాకలి రమేష్, గున్ని మహేష్, దేశమని శీను, రాజేందర్ రెడ్డి, వడ్డే బాలయ్య, బాబు రాజ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి ఎల్లారాం రామకృష్ణారెడ్డి, మనోజ్, శ్రీధర్ చారి ,ఎం శీను, శంకర్ రాజు లింగారాం రఘు, చాకలి కృష్ణయ్య, రాజయ్య, లింగం, నరేష్, రాజయ్య, రవి, జేఏసీ ప్రతినిధులు, స్థానిక రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు మరింత
చేరువగా ఆధునిక వైద్య సేవలు

-ప్రకాశం జిల్లాలో తొలి విడతగా 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభం

(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)



ఒంగోలు,ప్రకాశం బ్యూరో, జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :

ప్రకాశం జిల్లాలో గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్‌లు) కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర స్థాయిలో 2006 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్‌లు)లను రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం ప్రకాశం జిల్లా పీజీఆర్ఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ పి. రాజాబాబు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, జిల్లాలో తొలి విడతగా 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ...

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కావడానికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు, ప్రజల ఇంటి ముంగిటకే ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను సద్వినియోగం చేసుకొని, అందుబాటులో ఉన్న వైద్య సేవలను పొందాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో తొలి విడతగా 14 కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ ఆరోగ్య మందిర్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అనగా బీఎస్సీ నర్సింగ్ క్వాలిఫికేషన్ తోను ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సేవలు అందిస్తారని వారు తెలిపారు. వీరు మాతాజీ సంరక్షణ సేవలు వ్యాధినిరోధక టీకాలు బిపి షుగర్ థైరాయిడ్, దీర్ఘకాలిక వ్యాధులు మరియు క్యాన్సర్ వంటి వాటికి మానసిక సంబంధ వ్యాధులకు రిఫరల్ సేవలు చికిత్సలు అందిస్తారని యోగ వంటినైపుణ్యాలను సైతం ప్రజలకు నేర్పిస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, ప్రోగ్రాం అధికారులు బి. శ్రావణ్ కుమార్, డాక్టర్ ఎస్.కె. నబి , పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎన్ హెచ్ ఎం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి సుబ్బలక్ష్మి, ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్, కందుకూరు డివిజన్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి సుమన ఈఈ కె కొండేపి డివిజన్ ఇంజనీర్ జై బాబు ఒంగోలు ఏకేవీ ప్రసాద్ ఒంగోలు జేఈ ఎన్ రామ్మూమారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస మీడియా అధికారి బి నరసింహారావు డిప్యూటీ డెమో కె.ఏ రాజు ప్రోగ్రాం అధికారులు, ఎపిడమిక్ సెక్షన్ పర్యవేక్షకులు ఎం మోహన్, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కొన్ని నెలలుగా తాగునీరు వృథా..పట్టించుకోని అధికారులు...

- సమస్య పై అధికారులు వెంటనే స్పందించాలి...





నాగారం, అక్టోబర్ 6;-(జర్నలిస్ట్ డైరీ)


ఫుట్‌కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ తూర్పు గాంధీనగర్ రోడ్డు నెంబర్.. 5, శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ మెయిన్ రోడ్, భవానీ నగర్ కాలనీ ఎంట్రెన్స్ వద్ద గత కొన్ని నెలలుగా తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా విలువైన తాగునీరు రోడ్లపై వృథాగా ప్రవహిస్తోందని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు విలువైన తాగునీరు ఇలా రోడ్లపై వృథా కావడం అత్యంత బాధాకరం అని, ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా వారు పేర్కొంటున్నారు.

ఈ సమస్యపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ సమస్యపై సంబంధిత హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బి, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, లీకేజీలను మరమ్మతు చేసి తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలతో పాటు సామాజిక కార్యకర్త ఆకుల సురేష్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు.

నిరుద్యోగ యువతకు
విదేశీ ఉద్యోగావకాశాలు

జర్మనీ, దుబాయ్ సహా పలు దేశాల్లో కొలువులు..





నాగారం, అక్టోబర్ 6:- (జర్నలిస్ట్ డైరీ)

జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో నియామకాలు చేపడుతున్నట్లు జిల్లా ఉపాధి కార్యాలయం వెల్లడించింది. జర్మనీ, ఇజ్రాయెల్, ఆస్ట్రియా, దుబాయ్, అమెరికా తదితర దేశాల్లో వివిధ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపింది. నర్సింగ్, ఆరోగ్య సంరక్షణ, రిజిస్టర్డ్ నర్సులు, హోం కేర్ నర్సులు, క్యాబ్ డ్రైవర్లు, ఈ-బైక్ రైడర్లు, కుక్‌లు, కౌంటర్ సిబ్బంది, స్పెషల్ నర్సులు తదితర ఉద్యోగాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొంది. ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ. 1.21 లక్షల నుంచి రూ. 3.40 లక్షల వరకు వేతనం లభించనున్నట్లు తెలిపింది. దుబాయ్‌లోని ఉద్యోగాలకు ఏఈడీ 1,200 నుంచి 6,000 వరకు వేతనం, అమెరికాలోని కొన్ని ఉద్యోగాలకు 70 వేల నుంచి 95 వేల డాలర్ల వార్షిక వేతనం ఉన్నట్లు వివరించింది. అర్హతలు.... ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీతోపాటు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. సంబంధిత ఉద్యోగాలకు అవసరమైన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపింది. విదేశీ ఉద్యోగాల నియామక ప్రక్రియను టామ్‌కామ్, జిల్లా ఉపాధి కార్యాలయం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు: 9866465024, 7842617596.
ఈ-మెయిల్: emp.medchal@gmail.com పరిశీలించాలని కోరారు.

పంటలు ఎండుతుంటే పరాచకాలా..?

- చౌరస్తాలో తొడలు కొట్టడం కాదు..
- పంటల బీమా ఎందుకు అమలు చేయడం లేదో సీఎం దగ్గర తొడలు కొట్టి అడగాలి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సవాల్
- చేలల్లో కన్నీళ్లు.. రైతు కష్టాలపై పాలకులకు సోయేది?
- బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి విమర్శలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 06 (జర్నలిస్ట్ డైరీ) :

చింతగూడెంలో విద్యుత్ సమస్యతో పంటలు ఎండిపోతున్నాయి.. పదేపదే కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లపై అధికారులు దృష్టి సారించాలి ఫరూఖ్‌నగర్ మండలం చింతగూడెం గ్రామ శివారులో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టించుకోవాల్సిన పాలకులు చౌరస్తాలో తొడలు కొట్టి ప్రజా సమస్యలతో పరాచకాలు ఆడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కరెంటు కష్టాలతో ప్రకృతి వైపరీత్యాలతో ఎన్నుతున్న పంటలను పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజులుగా ట్రాన్స్‌ఫార్మర్ పలుమార్లు కాలిపోవడంతో సుమారు 20 ఎకరాల పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ప్రతి రెండు, మూడు గంటలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండటంతో ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆరోపించారు. “రైతుల పంటలు కళ్లముందే ఎండిపోతుంటే ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు? రైతుల కష్టాలు కనిపించడం లేదా?” అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం, విద్యుత్ భారం, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతుల పంటలకు పంటల బీమా ఎందుకు అమలు చేయడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. “షాద్‌నగర్ చౌరస్తాలో తొడలు కొట్టడం కాదు.. రైతులకు పంటల బీమా ఎందుకు అమలు చేయడం లేదో సీఎం దగ్గర తొడలు కొట్టి అడగాలి. ఎండిన పంటలకు ఏం ఇస్తావో చెప్పి తొడలు కొట్టు. కరువుతో రైతులు ఎంత నష్టపోతున్నారో సోయి ఉందా?” అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రైతులకు కేవలం హామీలు, మాటలు కాకుండా పంటల బీమా, పంట నష్టపరిహారం, నిరంతర విద్యుత్ సరఫరా అందించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. చింతగూడెం గ్రామంలోని విద్యుత్ సమస్యకు వారం నుంచి పది రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపకపోతే రైతులతో కలిసి సంబంధిత విద్యుత్ ఉపకేంద్రాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఈసునాతి శ్రీనివాస్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నర్సింహా యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కంచుకోట మహేష్, బీజేపీ సీనియర్ నాయకుడు సుధాకర్ అప్ప, కరేడ్ల నరేందర్ రెడ్డి, కొత్తూరు మండల అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షుడు అల్లం అనిల్ గౌడ్, హాజీపల్లి ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు రాజు నాయక్, కృష్ణ యాదవ్, రాజు, వివేక్, రఘు గౌడ్, హరీశ్వర్, ధనరాజ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో గుప్త నిధుల తవ్వకాలపై కలకలం...

వేద పాఠశాల వెనుక రహస్యంగా తవ్వకాలు.. విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్..





నాగారం, అక్టోబర్ 6:- (జర్నలిస్ట్ డైరీ)

వేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కీసరగుట్టలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు సమాచారం కలకలం రేపింది. ఆలయ పరిసరాల్లోని వేద పాఠశాల వెనుక భాగంలో కొందరు వ్యక్తులు రహస్యంగా తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో తవ్వకాలు జరిపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.చారిత్రక ప్రాధాన్యం ఉన్న కీసరగుట్ట ప్రాంతంలో ఇలాంటి తవ్వకాలు జరగడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, తవ్వకాలు ఎవరు చేశారు, ఏ కారణంతో చేశారు అనే విషయాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి
- షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష
- షాద్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష



రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 06 (జర్నలిస్ట్ డైరీ) :

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని ఫరూఖ్‌నగర్ మండలంలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై అధికారులు సమగ్రంగా సమీక్షించారు. సమావేశానికి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీరు ఎంతో విలువైనదని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు నీటి వనరులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.డీఎస్ఆర్‌లో సమయ నమోదు, ఫొటోల అప్‌లోడ్ విధానంపై అధికారులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. పౌర సేవలు, జలసిరి కార్యక్రమం, వ్యవసాయ కుంటలు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు తదితర అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, వ్యర్థాల విభజనలో నాలుగు రకాల విధానాన్ని పాటించడం, తడి వ్యర్థాలతో కంపోస్ట్ తయారు చేయడం వంటి అంశాలపై కూడా చర్చించారు.గ్రామపంచాయతీల్లో రికార్డుల నిర్వహణ, ఆస్తి పన్నుల వసూళ్లు, నర్సరీల నిర్వహణ, వనమహోత్సవం, వి.బి.జి. రాంజీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, డీఎల్‌పీఓ వరలక్ష్మి, డీఆర్‌డీఓ శ్రీలత, అదనపు డీఆర్‌డీఓ సుభాషిణితో పాటు ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట, చౌదరిగూడ, కొందుర్గు మండలాల ఎంపీడీఓలు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు..

గాజులరామారంలో ఇందిరమ్మ
ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



నాగారం, అక్టోబర్ 6:-(జర్నలిస్ట్ డైరీ)

గాజులరామారం కైసర్‌నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో గాజులరామారం గ్రామంలోని సర్వే నెం. 346లో చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు చేయటంలో అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

-రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి









జరుగుమల్లి,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయటంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రి జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో వీటికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. హెలిప్యాడ్, ప్రజా వేదిక, అనంతరం పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశానికి సంబంధించిన సభా స్థలాలలో పట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, మరుగుదొడ్లు, వివిపిలకు ఆహ్వానాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి చెప్పారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లపై వివిధ శాఖలకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తిచేసేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దీనికోసం ఆర్డిఓ ను సమన్వయ అధికారిగా నియమించామని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు సచివాలయాల అధికారి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

రూ.4.5 కోట్లతో 13 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం

-గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

-జిల్లా కలెక్టర్ విజయ సునీత



మార్కాపురం,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లాలో రూ.4.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన 13 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా 265 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.గ్రామ స్థాయిలోనే ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించవచ్చన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా సాధారణ వ్యాధులకు వైద్య సేవలు, అవసరమైన మందుల పంపిణీ, ప్రాథమిక పరీక్షలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సేవలు అందించడంతో పాటు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు.ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు స్నేహ పూర్వకంగా సేవలు అందించాలని,క్లినిక్‌ల నిర్వహణ, పరిశుభ్రత, మందుల లభ్యతపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కావడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఎంహెచ్వో మనస్సే, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం

-మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

-కొండపి ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు ప్లేట్లు, గ్లాసులు, సిబ్బందికి యూనిఫామ్ అందజేసిన మంత్రి





టంగుటూరు, ఒంగోలు ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలోకొండపి ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్లేట్లు, గ్లాసులు సిబ్బందికి యూనిఫామ్ మంత్రి పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీలుగా పదోన్నతులు పొందిన ముగ్గురు ఆయాలను మంత్రి పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలలో మహిళలు, పిల్లలకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందించడంతో పాటు వాటికి స్వంత భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లు అత్యంత దయనీయ స్థితిలో ఉండేవి..సకాలంలో టీచర్లకు జీతాలు చెల్లించే వారు కాదు.. టీచర్లు నానా ఇబ్బందులు పడేవారన్నారు. నేడు క్రమంగా ప్రతీనెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం రెండు సార్లు జీతాలు పెంచిందని గుర్తు చేశారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చింది కూటమి ప్రభుత్వమని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లలో టెలివిజన్, ఆర్వో వాటర్, ఆట వస్తువులు, చార్టులు ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇలా అన్ని వసతులు కల్పించినట్టు చెప్పారు. అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతున్నాయని మంత్రి వివరించారు.

టీడీపీ 'అంతర్గత విభేదాల'పై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దృష్టి.. నేతలకు కీలక సూచనలు

-తిరువూరు టీడీపీ వివాదంపై రంగంలోకి దిగిన పల్లా శ్రీనివాసరావు

-ఎమ్మెల్యే కొలికపూడి, బాలకోటయ్యలకు కీలక సూచనలు

-దెందులూరు టోల్‌ప్లాజా ఘటన పైనా విచారణ

-చింతమనేని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న శ్రీనివాసరావు

-క్రమశిక్షణ పాటించాలని నేతలకు స్పష్టం



మంగళగిరి ఏపీ బ్యూరో జర్నలిస్ట్ డైరీ :
తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల పరిష్కారంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. తిరువూరు నియోజకవర్గంతో పాటు దెందులూరు ఎమ్మెల్యేకు సంబంధించిన వివాదాలపై ఆయన లోతుగా విచారణ చేపట్టారు. సంబంధిత నేతలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, వారి నుంచి వివరణ కోరారు. ముందుగా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాల కోటయ్య మధ్య తలెత్తిన విభేదాలపై పల్లా శ్రీనివాసరావు ఆరా తీశారు. ఇరువురితో విడివిడిగా సమావేశమై, వారి మధ్య ఉన్న పరస్పర ఆరోపణలు, పార్టీకి అందిన ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అనవసర వివాదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



టోల్‌ప్లాజా ఘటన ఆరోపణలపైనా పల్లా శ్రీనివాసరావు విచారణ

అదేవిధంగా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై వచ్చిన టోల్‌ప్లాజా ఘటన ఆరోపణలపైనా పల్లా శ్రీనివాసరావు విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను చింతమనేని ప్రభాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. టోల్‌ప్లాజా సిబ్బంది, లారీ డ్రైవర్లు అందించిన సమాచారం మేరకు ఈ వివాదంతో చింతమనేనికి ఎటువంటి సంబంధం లేదని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను పల్లా శ్రీనివాసరావు సేకరించారు.

పార్టీ క్రమశిక్షణను, ఐక్యతను కాపాడాలని దిశానిర్దేశం

ఈ సందర్భంగా పార్టీ నేతలతో మాట్లాడిన ఆయన, వ్యక్తిగత విమర్శలకు లోనుకాకుండా పార్టీ క్రమశిక్షణను, ఐక్యతను కాపాడాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని స్పష్టం చేశారు

వెలిగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశం



మార్కాపురం,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ
వెలిగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఇడుపూరు--1, ఇడుపూరు--2, వేములకోట పునరావాస లేఔట్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, వెలిగొండ ప్రాజెక్టు సిబ్బంది,రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా లేఔట్లలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో మిగిలి ఉన్న పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పునరావాస లేఔట్లలో ప్లాట్ల గుర్తింపు స్పష్టంగా ఉండేలా రాళ్లు పాతి, నంబర్లు వేయించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా లేఔట్లలో అవసరమైన లెవెలింగ్ పనులను వేగంగా చేపట్టి పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ లైట్ల ఏర్పాటు, మంచినీటి వసతి కల్పన వంటి మౌలిక సదుపాయాల పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకుని నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పునరావాస కాలనీల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ పనులను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు సిబ్బంది, తహసిల్దార్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు.. 'రాజధాని పనులపై' సమీక్షలో చంద్రబాబు కీలక ఆదేశాలు

-నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం

-గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి

-ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం

-ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు



అమరావతి, ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు.

పనుల వేగాన్ని మరింత పెంచాలన్న చంద్రబాబు

నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు.

ఔటర్ రింగ్ రోడ్డు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలి

రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటు చేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

గ్రామాల్లో పల్లెనిద్ర.. ప్రజల్లో పోలీసుల చైతన్యం





ఒంగోలు,ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణ ప్రజలకు శాంతి భద్రతలు, నేరాల నివారణపై అవగాహన కల్పించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు పల్లెనిద్రను శక్తివంతమైన వేదికగా వినియోగిస్తున్నారు.పోలీసు అధికారులు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వదంతులు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దని, అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్‌లు, ఏపీకే ఫైల్ మోసాలు, అపరిచిత కాల్స్, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. నేరాల నియంత్రణలో సీసీటీవీల ప్రాధాన్యతను వివరించి ప్రతి ఒక్కరూ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

జగన్ ను విమర్శించడానికే సభ పెట్టారు.. వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి

-ప్రొద్దుటూరు జల్ జీవన్ మిషన్ సభపై రవీంద్రనాథ్ రెడ్డి విమర్శలు

-గత ప్రభుత్వ పనులకు కూటమి సర్కార్ క్రెడిట్ కొట్టేస్తోందని ఆరోపణ

-ఉచిత ఇసుక పేరుతో కృష్ణా నదిని దోచుకుంటున్నారని ఫైర్



కడప,జిల్లా బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
ప్రొద్దుటూరులో నిర్వహించిన జల్ జీవన్ మిషన్ సభ కేవలం ప్రచారం కోసమేనని... మాజీ ముఖ్యమంత్రి జగన్ ను విమర్శించడానికే పెట్టారని వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన పనులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్రెడిట్ కొట్టేస్తోందని విమర్శించారు.
గత ప్రభుత్వ హయాంలోనే ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు, ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ ప్రారంభమయ్యాయని రవీంద్రనాథ్ రెడ్డి గుర్తుచేశారు. ప్రొద్దుటూరు–మైలవరం రిజర్వాయర్ తాగునీటి ప్రాజెక్టు పనులు 90 శాతానికి పైగా తమ హయాంలోనే పూర్తయ్యాయని, 2022లోనే విజయవంతంగా ట్రయల్ రన్ కూడా నిర్వహించామని తెలిపారు. అలాగే, రూ.700 కోట్లతో ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం శాశ్వత తాగునీటి ప్రాజెక్టును చేపట్టింది కూడా తమ ప్రభుత్వమేనని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఉచిత ఇసుక పేరుతో కృష్ణా నదిని దోచుకుంటోందని ఆయన ఆరోపించారు. గతంలో రూ.6,000 ఉన్న ఇసుక ధర ఇప్పుడు రూ.28,000కు చేరిందని విమర్శించారు. ఇంటింటికీ తాగునీరు ఇవ్వడంలో విఫలమైన ప్రభుత్వం, ఇంటింటికీ మద్యం సరఫరా అయ్యేలా చూస్తోందని ఎద్దేవా చేశారు. కమీషన్ల కోసం రూ.11,000 కోట్ల విలువైన టెండర్లను రద్దు చేసి, మళ్లీ అవే పనులకు రీ–టెండర్లు పిలుస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన బుద్ధి చెబుతారని రవీంద్రనాథ్ రెడ్డి హెచ్చరించారు

పేదల ఆరోగ్య భద్రతే బీజేపీ లక్ష్యం

-హైకోర్టు కాలనీలో ఘనంగా 'సేవా సంకల్ప్' మెగా హెల్త్ క్యాంప్

-ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాప్రస్థానం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

-విశేష సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు ఉచితంగా మందుల పంపిణీ



జర్నలిస్ట్ డైరీ హయత్నగర్ అక్టోబర్ 06:-
ఎల్ బి నగర్ నియోజకవర్గం హయత్నగర్ మండలం భాగ్యలత హైకోర్టు కాలనీ లో నేడు ?ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా హైకోర్టు కాలనీ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మర్రి మధుసూదన్ రెడ్డి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ ఎల్బీ నగర్ నియోజకవర్గ ఇంచార్జి సామ రంగారెడ్డి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి సామ ప్రభాకర్ రెడ్డి వీహెచ్‌పీ నాయకులు యాదగిరి రావు వెంకన్న మహిళా నాయకురాలు పార్వతి హాజరై వైద్య శిబిరాన్ని పరిశీలించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే దేశ ప్రగతికి పునాది అని సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.నరేంద్ర మోదీ నాయకత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు."సేవే లక్ష్యం ప్రజా సంక్షేమమే ధ్యేయం" అనే నినాదంతో పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజాసేవలో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,సాహెబ్‌నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌నాథ్,డివిజన్ సీనియర్ నాయకులు గోవిందాచారి,చంద్రపాల్ రెడ్డి,విష్ణు,లక్ష్మణ్,మహిళా నాయకురాలు సుజాత, బీజేవైఎం నాయకులు రితిక్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి



మద్దిపాడు,ఒంగోలు, ప్రకాశం బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
మద్దిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని దొడ్డవరం గ్రామ శివారు పొలాల్లో పేకాట స్థావరంపై ఒంగోలు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జ్ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో 8 మందిని అదుపు లోకి తీసుకుని, వారి నుండి రూ.7,600 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కేసు నమోదు నిమిత్తం మద్దిపాడు పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.ఈ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

తమిళనాడు సీఎం విజయ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు

-తమిళనాడు సీఎం విజయ్‌తో టీడీపీ ఎంపీల బృందం భేటీ

-విజయవాడలో జరిగే 'విజయవాడ ఉత్సవ్'కు ప్రత్యేక ఆహ్వానం

-లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో విజయ్‌ని కలిసిన పలువురు ఎంపీలు

-సీఎం విజయ్ వినయం, ఆప్యాయత ఆకట్టుకున్నాయని ట్వీట్



విజయవాడ,ఏపీ బ్యూరో, జర్నలిస్ట్ డైరీ :
తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను తెలుగుదేశం పార్టీ ఎంపీల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. విజయవాడలో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్'కు ఆయనను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ విషయాన్ని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవ రాయలు తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు.లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వం లోని ఈ బృందంలో ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కేశినేని శివనాథ్, జి.ఎం.సి. హరీశ్ బాలయోగిలతో పాటు విజయవాడ ఉత్సవ్ కమిటీ చైర్మన్ కె. మురళి ఉన్నారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, చిరస్మరణీయంగా జరిగిందని శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. సీఎం విజయ్ చూపిన వినయం, ఆప్యాయత, సౌజన్యం తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు.తెలుగు, తమిళ ప్రజల మధ్య సరిహద్దులకు అతీతమైన సాంస్కృతిక, కళా, సినీ, సంప్రదాయ బంధం ఉందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈ స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు 'విజయవాడ ఉత్సవ్' ఒక అద్భుతమైన వేదిక అని ఆయన వివరించారు. ఈ వేడుక కోసం విజయ్‌ను విజయవాడకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ఆయన రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు

ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఐక్యకూటమిని గెలిపించాలి: ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు


ఎన్నికల సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 6 జర్నలిస్ట్ డైరీ :
ఆర్టీసీ సంస్థను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ అన్నారు. టి ఎస్ ఆర్ టి సి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐక్య కూటమి అభ్యర్థులకు మద్దతుగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ హనుమకొండ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన ఎన్నికల సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘాలకు అండగా నిలవాలని, ఎన్నికల్లో ఐక్యకూటమి అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. కార్మికుల గొంతుకగా నిలిచే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ఆర్టీసీలో మరింత మెరుగైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఎన్నికలు కేవలం సంఘాల మధ్య పోటీగా కాకుండా కార్మికుల భవిష్యత్, హక్కులు, సంక్షేమానికి సంబంధించిన ఎన్నికలుగా భావించి ప్రతి కార్మికుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించాలని కేఆర్ నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు,మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

ప్రమాదవశాత్తు కాలుజారి నీట మునిగి విషాదాంతం





చింతపల్లి, అక్టోబర్ 6 జర్నలిస్ట్ డైరీ :
ఈతకు వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు కాలుజారి నీట మునిగి మృతి చెందిన విషాద ఘటన చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరిజనాపురం గ్రామానికి చెందిన కంబాలపల్లి అబ్బమ్మ, ఎల్లయ్య దంపతుల కుమారుడు కంబాలపల్లి శివశంకర్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం యథావిధిగా పాఠశాలకు వెళ్లిన శివశంకర్.. సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలోని దేవే దొరబండ ప్రాంతానికి ఈతకు వెళ్లాడు.ఈత కొడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో మునిగిపోయి శివశంకర్ మృతి చెందాడు. స్నేహితుల ద్వారా సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు అబ్బమ్మ, ఎల్లయ్య వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనను నిర్ధారించుకున్నారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

అంకం మోహన్ సేవలు మరువలేనివి

వర్ధంతి సభలో నివాళులర్పించిన సర్పంచ్ కాశగోని వెంకటయ్య



గోడకొండ్ల, అక్టోబర్ 6 జర్నలిస్ట్ డైరీ :
చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ దివంగత అంకం మోహన్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య హాజరై అంకం మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి, ప్రజలకు అంకం మోహన్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన సేవలను గ్రామ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. అనంతరం అంకం మోహన్ సతీమణి అంకం సుమతి, కుమారులు అంకం శ్రీనివాస్, అంకం ప్రవీణ్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో తమ్మడగొని శంకర్, కేశగొని యాదయ్య, ఆర్కపల్లి కృష్ణయ్య, గారే యాదయ్య, రెడ్డగొని పెద్దయ్య, బాదేపల్లి వెంకటయ్య, కోడుదూటి వెంకటయ్య, పోలేపల్లి నరేష్, గనగోని అశోక్ యాదవ్, బాదేపల్లి లాలూ గౌడ్, ఐలగోని రాజు, ఆర్కపల్లి శేఖర్, పెద్దూరి శ్రీకాంత్ గౌడ్, పోలేపల్లి సాయి, గోవిందరాజు, మస్న దామోదర్ తదితరులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈసీపై నిరసనలకు బీజేడీ మద్ధతు..

-నవీన్ పట్నాయక్‌కు థ్యాంక్స్ చెప్పిన మమత..!



న్యూఢిల్లీ జర్నలిస్ట్ డైరీ :

న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వద్ద విపక్షాల నిరసనకు బిజూ జనతాదళ్ మద్దతు తెలిపింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి చేపట్టిన మార్చ్‌లో బీజేడీ ఎంపీలు పాల్గొన్నారు. బీజేడీ ప్రతిపక్ష కూటమిలో అధికారిక భాగస్వామి కాకపోయినప్పటికీ ఈ నిరసనకు బీజేడీ మద్దతివ్వడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.నిరసనకు బీజేడీ మద్దతు ప్రకటించడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. నవీన్ పట్నాయక్‌కు మమత ధన్యవాదాలు తెలిపారు. విపక్ష పార్టీల మధ్య సమన్వయం అవసరమన్నారు. బీజేడీ ఎంపీలు మానస్ మంగరాజ్, సులతా దేవ్ విపక్షాల మార్చ్‌లో పాల్గొన్నారు. పార్టీ అధినేత, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆదేశాల మేరకే నిరసనలో పాల్గొన్నట్లు మంగరాజ్ తెలిపారు. అయితే ఇండియా కూటమిలో బీజేడీ చేరలేదని ఆ పార్టీ ఎంపీ సులతా దేవ్ స్పష్టంచేశారు. తమ పార్టీ ఇండియా కూటమితోనూ, ఎన్డీయేతోనూ సమదూరం పాటిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ కోసం మాత్రమే ఈ నిరసనలో పాల్గొంటున్నామని చెప్పారు.

హార్ముజ్ జలసంధి వద్ద నౌకపై దాడి..

-11 మంది భారతీయులకు గాయాలు



న్యూఢిల్లీ జర్నలిస్ట్ డైరీ :

హార్ముజ్ జలసంధి వద్ద ఒక నౌకపై జరిగిన దాడిలో 11 మంది భారతీయ సిబ్బంది గాయపడ్డారు. ఒమన్ తీరంలో మంగళవారం ఈ ఘటన జరిగినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. హార్ముజ్ జలసంధి వద్ద, ఒమన్ తీరంలో పనామాకు చెందిన ఎంటీ ఆన్ పీస్ అనే వాణిజ్య నౌకపై గుర్తు తెలియని వస్తువుతో దాడి జరిగింది. ఈ దాడిలో నౌకలో ఉన్న 12 మంది సిబ్బంది గాయపడ్డారు.వీరిలో 11 మంది భారతీయులు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో నౌకలో 19 మంది ఉండగా.. వారిలో 17 మంది భారతీయులు. ఈ ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న ఒమన్ అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. నౌక వద్దకు చేరుకుని గాయపడిన వారిని రక్షించారు. బాధితుల్ని ఒమన్‌లోని ఖసాబ్‌లో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిని భారత్ ఖండించింది. భారతీయుల్ని రక్షించినందుకు ఒమన్ ప్రభుత్వానికి భారత్ కృతజ్ఞతలు తెలిపింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు జరుగుతుండటంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే కాల్పుల విరమణ పాటించాలని, ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలని భారత్ ఆకాంక్షించింది. వాణిజ్య నౌకలపై దాడి చేసి, సాధారణ ప్రజలు, నిర్మాణాలపై దాడి చేయడం సరికాదని ఇండియా వ్యాఖ్యానించింది. అంతర్జాతీయ జలమార్గాలు స్వేచ్ఛా ప్రయాణం ఉండాలని సూచించింది. ఇక, ఈ దాడికి పాల్పడింది ఎవరు.. దేనితో దాడి జరిగింది అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై విచారణ కొనసాగుతోంది.

ఘోర ప్రమాదం..

-ట్రక్కును ఢీకొన్న బొలెరో.. ఏడుగురు మృతి



న్యూఢిల్లీ జర్నలిస్ట్ డైరీ :


గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న ట్రైలర్ ట్రక్కును ఒక ఎస్‌యూవీ కారు ఢీకొనడంతో ఏడుగురు మరణించారు. ఈ ఘటన మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో గుజరాత్, భావనగర్-సోమనాథ్ నేషనల్ హైవే సమీపంలో, తలజా తాలూకా, త్రపాజ్ గ్రామం వద్ద జరిగింది. బాధితులు ఒక బొలెరో కారులో భావనగర్ నుంచి అలాంగ్ వెళ్తుండగా, సర్వీస్ రోడ్డుపై ఆగి ఉన్న ఒక ట్రైలర్ ట్రక్కును ఢీకొంది.ఈ ఘటనలో కారులోని ఏడుగురు మరణించారు. ఆరుగురు ఘటనా స్థలంలోనే మరణించగా, మరొకరు ఆస్పత్రికి తీసుకెళ్లగా ప్రాణాలు కోల్పోయారు. వీరంతా స్థానిక షిప్పుయార్డులో పని చేస్తున్నవారిగా గుర్తించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీం వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. అంబులెన్సుల్ని మోహరించారు. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. బొలెరో వాహనం వేగంగా ట్రక్కును ఢీకొంది. దీంతో వాహనం తీవ్రంగా దెబ్బతింది. బాధితుల్ని బయటకు తీయడానికి పోలీసులు చాలా శ్రమించాల్సి వచ్చింది. డోర్లు తెరవడానికి రాడ్లు వంటివి ఉపయోగించాల్సి వచ్చింది. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. బాధితుల మృతదేహాల్ని పోస్టుమార్టం కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. వాహనం ఢీకొనడానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారని జిల్లా ఎస్పీ నితేష్ పాండే తెలిపారు.

‘మ్యాట్ రేస్’ పేరుతో నిద్రపోటీ..

-గెలిస్తే రూ.12 లక్షల బహుమతి..!

న్యూఢిల్లీ జర్నలిస్ట్ డైరీ :

ఎప్పుడూ పనిలో నిమగ్నమై, తీవ్రమైన అలసటతో ఉండే జపాన్ లో ఓ వినూత్న పోటీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. గాఢంగా నిద్రపోవడమే ఈ పోటీలోని టాస్క్. గెలిచిన వారికి ఏకంగా రెండు మిలియన్ యెన్ల కు పైగా (భారత కరెన్సీలో సుమారు రూ.12 లక్షలు) బహుమతిగా అందిస్తారు. టోక్యో లో ‘మ్యాట్ రేస్ పేరుతో ఓ పరుపుల తయారీ కంపెనీ ఈ వింత పోటీ నిర్వహించింది.నిన్న జరిగిన ఈ పోటీలో తమను తాము ‘కాంపిటేటివ్ స్లీపర్స్’ అని పిలుచుకునే దజన్ల మంది పాల్గొన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఓ గదిలో తక్కువ కాంతిలో, సౌకర్యవంతమైన పరుపులపై వీరంతా 90 నిమిషాలపాటు నిద్రపోయారు. ప్రతి ఒక్కరి తలకు స్లీప్ ట్రాకింగ్ పరికరాలను అమర్చారు. ఎవరు ఎంత వేగంగా నిద్రలోకి జారుకున్నారు..? ఎంత గాఢంగా నిద్రపోయారు..? అనే అంశాల



ఆధారంగా విజేతను ఎంపిక చేశారు. ఈ పోటీలో పాల్గొన్న కొందరు తమ పక్కన ఇష్టమైన టెడ్డీబేర్లను పెట్టుకుని నిద్రపోవడం కనిపించింది. జపాన్ ప్రజలు తీవ్రమైన నిద్రలేమితో బాధపడుతున్నారని, వారిలో నిద్రపై అవగాహన పెంచేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని నిర్వాహక సంస్థ ‘కోలా స్లీప్ జపాన్’ క్రియేటివ్ డైరెక్టర్ రిచిరో నకమా తెలిపారు. జపాన్ ప్రజలు చాలా కష్టపడి పనిచేస్తారని, నిద్రను ఇలా ఒక పోటీగా మార్చడం ద్వారా అందరూ కలిసి నిద్రపోవడం, దానిపై ఆసక్తి పెంచుకోవడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) 2021 డేటా ప్రకారం.. జపనీయులు రోజుకు సగటున 7 గంటల 24 నిమిషాలు మాత్రమే నిద్రపోతున్నారని, ఇది ఓఈసీడీ దేశాల్లో అత్యంత తక్కువని తేలింది. ఎక్కువ పని గంటలు, సుదూర ప్రయాణాలు దీనికి కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ఈ పోటీలో పాల్గొన్న 32 ఏళ్ల చిసాటో హోండా మాట్లాడుతూ.. సమయం ఇట్టే గడిచిపోయింది. ఇంకాస్త ఎక్కువసేపు నిద్రపోతే బాగుండేదనిపించిందని, ఇది చాలా సంతోషకరమైన పోటీ అని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ నిద్ర పోటీలో ‘సుయిమీ’ అనే మహిళ విజేతగా నిలిచారు. బహుమతిగా వచ్చిన డబ్బుతో తాను వేరుగా ఇల్లు తీసుకుంటానని చెప్పారు. యువరాణి బెడ్ లాంటిది కొనుక్కుంటానని ఆనందంగా తెలిపారు.

ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేందుకు

సిద్ధమైన ఇజ్రాయెల్ !

న్యూఢిల్లీ జర్నలిస్ట్ డైరీ :

ఫ్లైదుబాయ్ 1073 విమానం లో పైలట్ మచ్చర్‌పై ఒమనీ కోపైలట్ దాడి చేసిన విషయం తెలిసిందే. అయితే 170 మందికిపైగా ప్రయాణికులతో వెళ్తున్న ఆ విమానాన్ని కూల్చేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైనట్లు తెలిసింది. సౌదీ అరేబియాలో ఆ విమానం దిగడానికి ముందు ఫైటర్ జెట్లను ఇజ్రాయెల్ మోహరించినట్లు సీబీఎస్ న్యూస్ వార్తా కథనం ద్వారా వెల్లడైంది. దుబాయ్ నుంచి ఫ్లైదుబాయ్ విమానం బయలుదేరిన తర్వాత.. అకస్మాత్తుగా ఆ ప్లేన్ దారి మళ్లింది. ఆ సమయంలో విమానం నుంచి ఎటువంటి సమాధానం అందకపోవడంతో.. ఇజ్రాయిలీ వైమానిక దళం ఆ విమానాన్ని షూట్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.ఫ్లైదుబాయ్ విమానం దారి మళ్లడంతో ఇజ్రాయెల్ అధికారులు తక్షణమే ఓ కమిటీని ఏర్పాటు చేశారని, కమాండ్ సెంటర్‌ను కూడా సెటప్ చేశారని, ఇజ్రాయిలీ వైమానిక క్షేత్రాన్ని మూసివేసి, ఫైటర్ జెట్లను మోహరించినట్లు సీబీఎస్ న్యూస్ మీడియా



నివేదికలో పేర్కొన్నారు. ఒకవేళ విమానం తమ వైమానిక క్షేత్రానికి దగ్గరగా వస్తే, జోర్డాన్‌లోని వైమానిక క్షేత్రానికి తమ యుద్ధ విమానాలను పంపి, దీనిపై ఇన్వెస్టిగేషన్ చేపట్టేవాళ్లమని ఇజ్రాయెల్ పేర్కొన్నది. కాక్‌పిట్‌తో విజువల్ కాంటాక్టు ఏర్పాటు చేసుకోవడానికి వీలైనంత దగ్గర ఐఏఎఫ్ పైలట్లు చేరుకునేవారని, ఆ పరిస్థితిని అంచనా వేసేవాళ్లమన్నారు. ఒకవేళ విమానాన్ని హైజాక్ చేసి, ఉగ్రవాదులు రెస్పాండ్ కాకుంటే, ఆ విమానాన్ని చెక్ చేసిన తర్వాత, కమిటీకి ఐఏఎఫ్ సమాచారాన్ని చేరవేసేదని, ఆ తర్వాత ఆ విషయాన్ని డిఫెన్స్ మినిస్టర్, ప్రధానికి తెలియజేసేవారని రిపోర్టులో తెలిపారు. కానీ విమానాన్ని షూట్ చేసే తుది నిర్ణయం మాత్రం ప్రధాని చేతుల్లో ఉంటుందని సీబీఎస్ న్యూస్ రిపోర్టులో పేర్కొన్నారు. బెన్ గురియన్ విమానాశ్రయం, అజ్రేలీ సెంటర్ లేదా హై వాల్యూ టార్గెట్‌ను ఢీకొట్టడం కన్నా.. విమానాన్ని పేల్చడమే ఉత్తమంగా భావించేవాళ్లమని ఇజ్రాయెల్ వర్గాలు ఆ కథనంలో పేర్కొన్నాయి. కాక్‌పిట్‌లో భారతీయ పైలట్ స్మిత్ మచ్చర్‌పై అటాక్ జరిగిన సమయంలో అతను మేడే కాల్ ఇచ్చాడు. ఆ తర్వాత కాక్‌పిట్ డోర్ ఓపెన్ చేయడంతో.. ఆ విమాన ప్రయాణికులు కోపైలట్‌ను నిర్బంధించారు. ఇజ్రాయెల్‌లో ఆ విమానాన్ని కూల్చాలని ఒమనీ కోపైలట్ భావించినట్లు దర్యాప్తులో తెలిసింది. ప్రస్తుతం స్మిత్ మచ్చర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

మీరు గెలిచింది కూడా ఆ విధానంలోనే..

ఇండియా బ్లాక్‌పై బీజేపీ విమర్శలు

న్యూఢిల్లీ జర్నలిస్ట్ డైరీ :

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలంటూ ప్రతిపక్ష ఇండియా బ్లాక్ నేతలు మంగళవారం ఢిల్లీలో ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, ఇండియా బ్లాక్ ఆందోళనపై బీజేపీ విరుచుకుపడుతోంది. పలు రాష్ట్రాల్లో మీరు (ఇండియా బ్లాక్ పార్టీలు) కూడా ఈ పద్ధతిలోనే గెలిచాయి కదా అని బీజేపీ ప్రశ్నించింది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ సహా ఇండియా బ్లాక్ పార్టీలపై విమర్శలు గుప్పించారు.వరుసగా ఎన్నికల్లో ఓడిపోతుండటంతో ఇండియా బ్లాక్ నిరాశలో ఉందన్నారు. కేరళ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌తోపాటు పంజాబ్, ఝార్ఖండ్‌లలో ప్రతిపక్షాలు ఇదే పద్ధతిలో గెలిచిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఓటమి కారణంతో నిరాశతో రాజ్యాంగ



వ్యవస్థల్ని కాంగ్రెస్ అవమానిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాలు ఓటమిని అంగీకరించాలని సూచించారు. అలా కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థల మీద దాడి చేయడం వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. సర్ ప్రక్రియను ఆయన సమర్థించారు. మరణించిన వారి పేర్లు, పౌరసత్వం లేని వారి పేర్లు, ఒకటికంటే ఎక్కువ పేర్లు ఉన్న ఓట్లు మాత్రమే తొలగిస్తున్నట్లు చౌహాన్ చెప్పారు. ఇదే అంశంపై మరో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కూడా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ.. రాజ్యాంగ వ్యవస్థల్ని నిత్యం అవమానిస్తున్నారని విమర్శించారు. రోజూ కాంగ్రెస్ చేస్తున్న ఈ డ్రామాకు ముగింపు పలకాలని ఆయన హితవు పలికారు. మంగళవారం జరిగిన ఈ ఆందోళనలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, అఖిలేష్ యాదవ్ సహా వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. ప్రతిపక్ష ఎంపీల ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది.

సౌదీపై కొనసాగుతున్న హౌతీ దాడులు..

- కీలక స్థావరాలపై దాడులు చేశామన్న హౌతీలు

న్యూఢిల్లీ జర్నలిస్ట్ డైరీ :

గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాపై హౌతీ ఉగ్రవాదుల దాడులు కొనసాగుతున్నాయి. సౌదీలోని కీలక స్థావరాలపై సోమవారం దాడి చేశామని హౌతీలు ప్రకటించారు. ఈ అంశంపై హౌతీ మిలిటరీ ప్రతినిధి యహ్యా సరీ మంగళవారం వివరాలు వెల్లడించాడు. సౌదీ అరేబియాలోని రియాద్ నగరంలో ఉన్న కింగ్ ఖలీద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌పై, రబిగ్‌లో ఉన్న అరాంకో రిఫైనరీపై దాడి చేసినట్లు చెప్పారు. డ్రోన్లు, బాలిస్టిక్ మిస్సైల్స్, క్రూయిజ్ మిస్సైల్స్‌తో దాడి చేసినట్లు వెల్లడించాడు.అలాగే, దక్షిణ సౌదీ అరేబియాలోని కొన్ని చిన్న ఎయిర్‌పోర్టులపై కూడా దాడి చేసినట్లు తెలిపారు. హౌతీలు.. యెమెన్‌లోని ప్రత్యేక మిలిటెంట్ గ్రూప్. అక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేస్తుంటారు. యెమెన్ సైన్యానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు సైన్యం. దీనికి నిధులు, ఆయుధాల్ని ఇరాన్ సమకూరుస్తుంటుంది. ఇరాన్ మద్దతుతో హౌతీలు సౌదీ అరేబియాపై దాడి చేస్తున్నారు. రియాద్ సహా అనేక ప్రాంతాల్లో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. అయితే, ఎక్కడ దాడి



జరిగింది.. ఆస్తి నష్టం, ప్రాణం నష్టం, గాయపడిన వారి వివరాల్ని సౌదీ ప్రభుత్వం వెల్లడించలేదు. ఒకపక్క హౌతీలు సౌదీపై దాడి చేస్తుంటే.. సౌదీ కూడా యెమెన్‌లోని హౌతీల స్థావరాలపై దాడులు చేస్తోంది. సౌదీ కూటమి దళాలకు చెందిన యుద్ధ నౌకలు హౌతీలపై దాడులు చేసినట్లు ఈ కూటమి ప్రతినిధి తుర్కి అల్ మల్కి తెలిపారు. యెమెన్, ఎర్ర సముద్ర తీరంలోని హోదెదా పట్టణంపై దాడి చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతం హౌతీల ఆధీనంలో ఉంటుంది. ఇక్కడ ఆసక్తికర విషయం ఏంటంటే.. యెమెన్ ప్రభుత్వానికి సౌదీ ప్రభుత్వం అండగా ఉంటే.. హౌతీ ఉగ్రవాదులకు మాత్రం ఇరాన్ అండగా ఉంటోంది. హౌతీల ఆధ్వర్యంలో ఉన్న సనా పట్టణంపైకి వెయ్యికిపైగా దాడులు చేశామని యెమెన్ ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు సౌదీ అరేబియాకు మద్దతు ఇచ్చేందుకు పాకిస్తాన్, టర్కీ అంగీకరించాయి. సౌదీకి తమ దేశాల నుంచి కొంతమంది సైన్యాన్ని పంపుతున్నట్లు తెలిపాయి.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' ట్రైలర్ విడుదల..


-థియేటర్లలో నవ్వులు గ్యారెంటీ!



టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. ఈ సినిమా మేకర్స్ అఫీషియల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. జానకిరామ్ మర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ సమర్పిస్తున్న ఈ సినిమాను కోన ఫిల్మ్ కార్పొరేషన్, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. 1990ల కాలం నాటి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు మాడుగుల గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథ, పూర్తి స్థాయి పీరియాడికల్ యాక్షన్-కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. శ్రీవిష్ణు తనదైన శైలిలో వినోదం పండిస్తూనే, సరికొత్త షేడ్స్‌లో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుండగా, ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా ఖూా 16ం సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. భారీ అంచనాల నడుమ ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

'రామాయణ'పై భారీ అప్‌డేట్..

-త్వరలోనే రెండో ట్రైలర్, ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్!



భారతీయ సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ చిత్రాల్లో 'రామాయణ' కూడా ఒకటి. బాలీవుడ్ నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ పౌరాణిక ఇతిహాస కథపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. 'రామాయణ'లో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో కనిపించనుండగా, సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తున్నారు. కన్నడ స్టార్ యష్ కీలకమైన రావణుడి పాత్రలో కనిపించనున్నారు. ఈ ముగ్గురు అగ్ర నటులు ఒకే ప్రాజెక్టులో భాగం కావడంతో సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. భారతీయ ఇతిహాసాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన రామాయణ కథను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారీ స్థాయిలో తెరపై ఆవిష్కరించేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.'రామాయణ' తొలి భాగాన్ని ఈ ఏడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించారు. విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ సినిమాకు సంబంధించిన ఒక్కో అప్‌డేట్ బయటకు వస్తుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన తొలి ట్రైలర్‌ను విడుదల చేశారు. భారీ విజువల్స్, పాత్రల రూపకల్పన, కథకు సంబంధించిన అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ట్రైలర్‌కు మంచి స్పందన రావడంతో రెండో ట్రైలర్‌పై కూడా ఆసక్తి నెలకొంది. ఇప్పుడు 'రామాయణ' నుంచి మరో కీలక అప్‌డేట్ రాబోతున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తొలి ట్రైలర్ తర్వాత రెండో ట్రైలర్‌ను కూడా విడుదల చేసేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి. రాబోయే కొద్ది రోజుల్లోనే 'రామాయణ' రెండో ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అయితే రెండో ట్రైలర్ విడుదల తేదీపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ప్రస్తుతం వినిపిస్తున్న వార్తలు ఎంతవరకు నిజమన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. 'రామాయణ'కు సంగీతం కూడా ఈ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన హన్స్ జిమ్మర్‌తో పాటు భారతీయ సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు కలిసి పనిచేస్తుండటంతో సినిమాకు సంబంధించిన సంగీతంపై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా. యష్ నిర్మిస్తున్నారు. కథ, తారాగణం, సాంకేతిక ప్రమాణాలు, సంగీతం ఇలా ప్రతి విషయంలోనూ భారీ స్థాయిని చూపించేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తోంది.



బ్లడీ రోమియో'లో నాయికగా?

'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని దక్కించుకున్న హీరో నాని తదుపరి సినిమా 'బ్లడీ రోమియో' కోసం సిద్ధమవుతున్నారు. సుజీత్ దర్శకత్వంలోస్టైలిష్ గ్యాంగ్‌స్టర్, రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కనుంది. త్వరలో ఈ సినిమా పట్టాలెక్కనుంది. ప్రస్తుతం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం పలువురు అగ్ర హీరోయిన్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. మీనాక్షి చౌదరి పేరు ప్రముఖంగా వినిపించింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ కథానాయికగా ఖరారైందని తెలిసింది.దర్శకుడు సుజీత్ డిజైన్ చేసిన పాత్రకు ఆమె పర్‌ఫెక్ట్ ఛాయిస్ అవుతుందని భావించిన మేకర్స్ ఆమె వైపే మొగ్గు చూపిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయంలో మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'కన్నప్ప' చిత్రంతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది ప్రీతి ముకుందన్. ఈ మధ్యకాలంలో బ్లాస్ట్, ఇదయం మురళీ వంటి తమిళ చిత్రాలతో విజయాలను తన ఖాతాలో వేసుకున్నది. ఒకవేళ 'బ్లడీ రోమియో'లో ఆమె కథానాయికగా ఖరారైతే తెలుగులో ఈ భామ కెరీర్‌కు మరింత ఊపునిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

ఆకట్టుకుంటున్న 'గరివిడి లక్ష్మి' ట్రైలర్



ఉత్తరాంధ్ర మారుమూల ప్రాంతానికి చెందిన ప్రముఖ జానపద, బుర్రకథ కళాకారిణి గరివిడి లక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ 'గరివిడి లక్ష్మి'. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ప్రముఖ నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, గౌరి నాయుడు జమ్ము దర్శకత్వం వహిస్తున్నారు. టాలెంటెడ్ నటి ఆనంది ప్రధాన టైటిల్ పాత్రలో నటిస్తుండగా, రాగ్ మయూర్ మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు నరేష్, శరణ్య ప్రదీప్, రాశి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.మగవారి ఆధిపత్యం ఉండే సాంప్రదాయ బుర్రకథ మరియు జానపద కళారంగంలో ఒక సామాన్య మహిళ చేసిన అద్భుత పోరాటం ఆధారంగా ఈ కథ రూపొందింది. 90వ దశకంలో ఏకంగా 10 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చి అప్పట్లో సంచలనం సృష్టించిన గరివిడి లక్ష్మి ప్రయాణాన్ని ట్రైలర్‌లో అత్యంత ఆకట్టుకునేలా చూపించారు. ఉత్తరాంధ్ర యాస, బాడీ లాంగ్వేజ్‌తో పాటు లక్ష్మి పాత్రలో ఆనంది ఒదిగిపోయిన తీరు ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేస్తోంది. ఇక చరణ్ అర్జున్ అందించిన జానపద బాణీలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా అక్టోబర్ 17న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటి జనరేషన్‌కు తెలియని ఒక గొప్ప జానపద కళాకారిణి జీవిత విశేషాలను వెండితెరపై చూసేందుకు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

షారుక్ 'కింగ్'లో కరీనా కపూర్..

--భారీ స్కెచ్‌తో స్పెషల్ సాంగ్,నవంబర్ 2న మరో సర్‌ప్రైజ్!



బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'కింగ్' ఒకటి. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'వార్', 'పఠాన్' వంటి భారీ చిత్రాలను తెరకెక్కించిన సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాతో షారుక్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ వెండితెరకు కథానాయికగా పరిచయం కానుండటం కూడా 'కింగ్'పై భారీ అంచనాలు నెలకొనేలా చేసింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన సమాచారం బాలీవుడ్ వర్గాల్లో వైరల్‌గా మారింది. ప్రముఖ నటి కరీనా కపూర్ 'కింగ్'లో ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. అంతేకాదు.. ఆమె కోసం ప్రత్యేకంగా ఓ పాటను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కరీనా కపూర్ 'కింగ్'లో ఓ ప్రత్యేక పాటలో మెరవనున్నారు. ఈ పాటను భారీ స్థాయిలో చిత్రీకరించేందుకు చిత్రబృందం ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోందట. ఈ నెలాఖరులో దక్షిణాఫ్రికాలో ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ జరగనున్నట్లు సమాచారం. షారుక్ ఖాన్, కరీనా కపూర్ కాంబినేషన్‌కు ఇప్పటికే బాలీవుడ్ ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. గతంలో వీరిద్దరూ కలిసి పలు చిత్రాల్లో నటించి అలరించారు. ఇప్పుడు 'కింగ్'లో వీరిద్దరూ మరోసారి తెరపై కనిపించబోతున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ ప్రత్యేక పాటను సినిమాలోనే అతిపెద్ద ఆకర్షణల్లో ఒకటిగా నిలిచేలా భారీగా తెరకెక్కించాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో పాటు స్టార్ పవర్‌ను కూడా ఉపయోగించుకుని ఈ పాటను రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ఇక షారుక్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా 'కింగ్' టీమ్ మరో సర్‌ప్రైజ్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. నవంబర్ 2న షారుక్ ఖాన్ జన్మదినం సందర్భంగా సినిమాకు సంబంధించిన కొత్త ప్రచార కంటెంట్‌ను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'కింగ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. షారుక్ ఖాన్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనుండగా.. సుహానా ఖాన్ కీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పుడు కరీనా కపూర్ ప్రత్యేక పాటలో కనిపించనున్నారనే వార్త సినిమాకు మరింత స్టార్‌డమ్‌ను తీసుకొస్తోంది. 'కింగ్'లో షారుక్, సుహానాతో పాటు బాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దీపికా పదుకొణె, అభిషేక్ బచ్చన్, రాణి ముఖర్జీ, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, జైదీప్ అహ్లావత్, అర్షద్ వార్సీ, రాఘవ్ జుయల్ తదితరులు ఈ సినిమాలో భాగమయ్యారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కింగ్' డిసెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465